ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :147 సోమవారం మార్చి 23 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాల బీభత్సం

-వడగండ్ల వానల తాకిడి


-పంటలకు భారీ నష్టం

-రాబోయే రోజుల్లో హెచ్చరికలు







మార్చి 22 (మనప్రజాప్రతినిధి): తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్న తరుణంలో అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వానలు ప్రజలను విస్మయానికి గురిచేశాయి. తెలంగాణలోని ఉమ్మడి వరంగల్, రాజన్న సిరిసిల్ల మరియు ఖమ్మం జిల్లాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. తడ్వాయి, వీర్నపల్లి వంటి మండలాల్లో వడగండ్లు కురవడంతో రబీ పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ముఖ్యంగా కోత దశలో ఉన్న మొక్కజొన్న, వరి మరియు మామిడి తోటలు దెబ్బతినడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పలుచోట్ల ఈదురు గాలుల ధాటికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వాతావరణ పరిస్థితులు అస్థిరంగా మారాయి. ఉత్తర కోస్తా ఆంధ్ర మరియు రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. విజయనగరం, విశాఖపట్నం మరియు అనంతపురం జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై చల్లని గాలులు వీస్తున్నాయి. అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు మరియు పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి కారణంగానే ఈ మార్పులు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ముఖ్యంగా ఈ అకాల వర్షాల ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా కనిపిస్తోంది. ఇప్పటికే మార్కెట్ కు చేరాల్సిన ధాన్యం తడిసి ముద్దవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన పంటలను గణించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. కొన్ని చోట్ల 70 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఉద్యానవన పంటలైన మిర్చి, పసుపు మరియు కూరగాయల సాగుపై కూడా ఈ వానల ప్రభావం అధికంగా ఉంది. హైదరాబాద్ నగరంలో కూడా వాతావరణం చల్లబడింది. నగరంలోని ఐటి కారిడార్ తో పాటు శివారు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. అయితే ఉదయం వేళ ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, సాయంత్రం అయ్యేసరికి ఉరుములు మొదలవుతున్నాయి. ఈ మార్పుల వల్ల చిన్న పిల్లలు మరియు వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాబోయే 24 గంటల్లో నగరంలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని సమాచారం. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అకాల వర్షాల వల్ల కలిగిన పంట నష్టాన్ని సమీక్షించడానికి ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నాయి. వ్యవసాయ శాఖ



అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టం వివరాలను సేకరించాలని ఆదేశాలు అందాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి అకాల మార్పులు సంభవి?ంచే అవకాశం ఉన్నందున, రైతులు తమ పంటలను భద్రపరుచుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం మరో రెండు రోజుల తర్వాత పొడి వాతావరణం ఏర్పడి మళ్లీ ఎండలు పెరిగే అవకాశం ఉంది.

## యాదాద్రిలో విషాదం అప్పుల భారంతో రైతు బలవన్మరణం



- పంట నష్టంతో తీవ్ర ఆవేదన
- రూ.20 లక్షల అప్పులు భారం
- పురుగుల మందు తాగి ఆత్మహత్య

యాదాద్రి భువనగిరి, మార్చి 22 (మనప్రజాప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లాలో అప్పుల భారాన్ని తట్టుకోలేక రైతు బలవన్మరణానికి పాల్పడిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ఆత్మకూరు(ఎం) మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన రైతు నాతి మల్లయ్య గౌడ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, మల్లయ్య గౌడ్ తనకున్న నాలుగు ఎకరాల భూమితో పాటు మరో రెండు ఎకరాలను కౌలుకు తీసుకుని మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాడు. పంట కోసం భారీగా పెట్టుబడి పెట్టి, దొరికిన చోటల్లా అప్పులు చేసి వ్యవసాయం కొనసాగించాడు. అయితే పంట చేతికొచ్చే సమయానికి సాగునీరు అందకపోవడంతో పంట పూర్తిగా ఎండిపోయింది. ఈ పరిస్థితితో మల్లయ్య తీవ్రంగా నష్టపోయాడు. ఇప్పటికే తీసుకున్న వ్యవసాయ అప్పులకు తోడు, కూతురు పెళ్లి కోసం చేసిన ఖర్చులు కూడా అతనిపై మరింత భారంగా మారాయి. మొత్తం సుమారు రూ.20 లక్షల అప్పు ఎలా తీర్చాలనే ఆందోళనతో తీవ్ర మనోవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అప్పుల ఒత్తిడి, పంట నష్టం కారణంగా నిరాశలోకి వెళ్లిన మల్లయ్య చివరకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటన గ్రామంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రైతుల ఆత్మహత్యల సమస్యపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్‌కు జీవన్‌రెడ్డి గుడ్‌బై



- అవమానాలే కారణమని సంచలన వ్యాఖ్యలు
- 25న అధికారిక రాజీనామా నిర్ణయం
- పార్టీలో మానసిక క్షోభపై ఆవేదన
- తదుపరి రాజకీయాలపై ఉత్కంఠ

జగిత్యాల, మార్చి 22 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత 20 నెలలుగా పార్టీలో ఎదుర్కొంటున్న అవమానాలు, అన్యాయాలు, మానసిక ఒత్తిడిని తాను ఇక భరించలేనని స్పష్టం చేసిన ఆయన, ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయానికి సంబంధించి జీవన్‌రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలకు లేఖ రాశారు. ఆ లేఖలో ఆయన తన ఆవేదనను స్పష్టంగా వ్యక్తం చేశారు. పార్టీలో తనకు గౌరవం లేకుండా, రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నిరంతరం అవమానాలను ఎదుర్కొంటూ కొనసాగడం తనకు సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ పరిస్థితులు తనను మానసికంగా తీవ్రంగా బాధించాయని, చాలా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నానని వివరించారు.తన భవిష్యత్ రాజకీయ ప్రస్థానంపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, తనను అనుసరిస్తున్న కార్యకర్తలతో చర్చించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని పేర్కొన్నారు. "నా రాజకీయ జీవితంలో మీ సహకారం ఎంతో

2

## విద్యా రంగానికి కొత్త దిశే

-వేగంగా యంగ్ ఇండియా పాఠశాలల నిర్మాణాలు

-మధిరలో పనుల పరిశీలన

-నాణ్యతపై దృష్టి, వేగంపై ఆదేశాలు

-గ్రామీణ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు

-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మధిర, మార్చి 22 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా బోనకల్లు మండలం లక్ష్మీపురంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లూ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్ట్ పురోగతిపై ప్రత్యక్షంగా అవగాహన పొందుతూ, పనుల ప్రస్తుత స్థితిని సమీక్షించారు. పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న అకాడమిక్ బ్లాక్స్,

2

## బంజారాహిల్స్‌లో ఉద్రిక్తత

-ఎంపీ సి.ఎం. రమేష్ హల్చల్

-వివాదాస్పద స్థలంలో ఉదయం ఉద్రిక్త పరిస్థితి

-ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వెనుక ఘటన

-పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న వివాదం

హైదరాబాద్, మార్చి 22 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వెనుక ఉన్న ఆనంద్ ప్రభాత్ సొసైటీకి చెందిన వివాదాస్పద స్థలంలో బీజేపీ ఎంపీ సి.ఎం. రమేష్ ఉదయం సమయంలో హల్చల్ చేశారు. ఉదయం పూటనే వివాదాస్పద స్థలం వద్దకు చేరుకున్న ఎంపీ సి.ఎం. రమేష్ అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. స్థలంపై హక్కుల విషయంలో ఇరుపక్షాల మధ్య ఉద్రిక్తతలు పెరిగినట్లు



తెలుస్తోంది. ఈ ఘటనతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం ఈ వివాదం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరింది. ఇరువర్గాల వాదనలు విన్న పోలీసులు తదుపరి చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పరిస్థితిని పోలీసులు నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.


# కాంగ్రెస్‌కు జీవన్‌రెడ్డి గుడ్‌బై

మెదటి పేజీ తరువాయి



ముఖ్యమైనది. మీ సూచనలు, మార్గదర్శనం నాకు అవసరం“ అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీంతో ఆయన తదుపరి రాజకీయ అడుగులు ఏవైపు ఉంటాయన్నదానిపై ఆసక్తి పెరిగింది. జీవన్‌రెడ్డి నిర్ణయంతో జగిత్యాల జిల్లా రాజకీయాల్లో వేడి పెరిగింది. ఆయన ఏ పార్టీలో చేరతారన్నదానిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చలు సాగుతున్నాయి. ఆయనతో పాటు మరికొందరు నాయకులు కూడా పార్టీని వీడే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామం స్థానిక రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. సీనియర్ నాయకుడైన జీవన్‌రెడ్డి పార్టీని వీడటం వల్ల పార్టీ బలహీనపడే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో ఈ నిర్ణయం కీలక మార్పులకు దారితీయవచ్చని అంచనా వేస్తున్నారు.

# విద్యా రంగానికి కొత్త దిశ



అడ్మినిస్ట్రేటివ్ భవనాలు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్స్, హాస్టల్ భవనాల పురోగతిని ఆయన సమగ్రంగా పరిశీలించారు. పనులు ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయా లేదా అన్నదానిపై అధికారులను ప్రశ్నించారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా వేగం పెంచాలని, ప్రతి దశను సమయానికి పూర్తి చేయాలని గుత్తేదారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ఆయన ప్రత్యేకంగా సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉపయోగించుకునే సదుపాయాలు కాబట్టి నిర్మాణాలు బలంగా, ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. సదుపాయాల విషయంలో కూడా అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని, ల్యాబ్స్, హాస్టళ్లలో అన్ని అవసరాలు సమకూర్చాలని సూచించారు. విద్యపై పెట్టే ప్రతి రూపాయి రాబోయే తరాల భవిష్యత్తుకు పెట్టుబడిగా నిలుస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పాఠశాలలు పూర్తయిన తర్వాత గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నగర స్థాయి విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, దీంతో విద్యా అసమానతలు తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. సమగ్ర విద్యా అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర విద్యా రంగంలో కీలక మార్పులకు దారితీయనున్నాయి. ఆధునిక సదుపాయాలు, నాణ్యమైన బోధనతో విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచే అవకాశముందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసి, భవిష్యత్తు తరాలకు బలమైన పునాది వేస్తుందని పేర్కొంటున్నారు.

# అమరావతి ప్రపంచస్థాయి నగరం చంద్రబాబు

**-ఐఎస్‌బీలో కీలక ప్రసంగం**
**-అమరావతిపై భారీ విజన్**
**-విశాఖలో డేటా సెంటర్ ప్రణాళికలు**



హైదరాబాద్, మార్చి 23 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటును 15 శాతానికి చేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్లో నిర్వహించిన 'సౌత్ ఏషియా లెర్నింగ్ మీట్'లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అమరావతిని ప్రపంచంలోనే అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు వెల్లడించారు. అక్కడ నివసించే వారికి అత్యుత్తమ జీవన ప్రమాణాలు కల్పిస్తూ, ఇతర ప్రాంతాల కంటే మెరుగైన వాతావరణం అందుబాటులో ఉంచుతామని చెప్పారు. అమరావతిలో జీవన నాణ్యతను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ అభివృద్ధికి తాను చేసిన కృషిని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. 1990లలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకున్న చర్యలను వివరిస్తూ, బిల్ గేట్స్ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని వెల్లడించారు. నాటి ప్రధాని వాజ్‌పేయితో కలిసి టెలికాం సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ట్రిపుల్ ఐటీ, నల్సార్, జీనోమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు తన కృషితో సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలపై మాట్లాడుతూ విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుందని తెలిపారు. భవిష్యత్తులో ప్రపంచ డేటా సెంటర్లకు భారత్ ప్రధాన కేంద్రంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్, ఆక్వాకల్చర్ రంగాల్లో అగ్రస్థానంలో ఉందని, గ్రీన్, సోలార్ ఎనర్జీ రంగాలను కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. గతంలో ప్రవేశపెట్టిన పీపీపీ విధానాన్ని ఇప్పుడు దేశవ్యాప్తంగా అనుసరిస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. 2019–24 మధ్య రాష్ట్ర అభివృద్ధి మందగించిందని వ్యాఖ్యానించిన ఆయన, ఇకపై వేగంగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి, ఆర్థికంగా బలమైన స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# నక్కపల్లిలో మెగా స్టీల్ ప్లాంట్‌డ అభివృద్ధికి కొత్త దశ

**-రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడి**
**-లక్ష మందికి ఉపాధి అవకాశాలు**
**-ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక ప్రాజెక్ట్**






అనకాపల్లి, మార్చి 22 (మనప్రజాప్రతినిధి): అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న 'అర్సెలార్ మిట్టల్‌నిప్పన్ స్టీల్ ప్లాంట్' ప్రాజెక్ట్ రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కీలక మలుపుగా మారబోతోంది. ఈ మెగా ప్రాజెక్ట్ శంకుస్థాపనకు సంబంధించి ఏర్పాట్లను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సి.ఎం. రమేష్, సీఎం టూర్ కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంటెన రామరాజు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తదితరులు పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. సుమారు రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించబడనున్న ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిపి దాదాపు లక్ష మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అధికారులు తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు అనుబంధ పరిశ్రమలు, సేవా రంగాలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపును తీసుకురానుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. రహదారులు, రవాణా, విద్యుత్, నీటి వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక వ్యాపారాలు కూడా పెరుగుతాయని, ఆర్థిక కార్యకలాపాలు విస్తరించే అవకాశముందని చెబుతున్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని నాయకులు తెలిపారు. ఈ మెగా ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించడమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# ఏపీకే ఫైళ్ల మోసాలపై అలర్ట్ ఫోన్ డేటా, బ్యాంక్ ఖాతాలకు ముప్పు

**-తెలియని లింకులపై అప్రమత్తంగా ఉండాలి**
**-సోషల్ మీడియాలో వస్తున్న ఫైళ్లపై జాగ్రత్త**
**-1930కు కాల్ చేసి వెంటనే ఫిర్యాదు చేయండి**
**-ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా**



అమరావతి, మార్చి 22 (మనప్రజాప్రతినిధి): ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేయడం వల్ల బ్యాంకు ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా హెచ్చరించారు. ముఖ్యంగా 'ఏపీకే ఫైళ్ల' రూపంలో వస్తున్న కొత్త తరహా సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని సూచిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ నేరగాళ్లు ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని డీజీపీ వివరించారు. 'గ్యాస్ కనెక్షన్ రీ–కేవైసీ, ప్రభుత్వ పథకాల పేరుతో ఏపీకే ఫైళ్లు పంపించి వాటిని డౌన్‌లోడ్ చేయిస్తారు. ఒకసారి ఆ ఫైల్ ఇన్‌స్టాల్ చేస్తే ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు వారి చేతికి చేరతాయి. తద్వారా ఖాతాలోని డబ్బును పూర్తిగా దోచేస్తారు' అని తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ఏపీకే ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు. ఈ ఫైళ్లు ఇన్‌స్టాల్ చేసిన వెంటనే ఫోన్‌లోని ఎస్ఎంఎస్‌లు, కాంటాక్టులు, పాస్‌వర్డ్‌లు వంటి కీలక సమాచారం నేరగాళ్లకు చేరే ప్రమాదం ఉందన్నారు. ఇది వినియోగదారుల ఆర్థిక భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. అనుకోకుండా ఇలాంటి మాల్వేర్ ఇన్‌స్టాల్ అయితే వెంటనే ఫోన్‌ను రీబూట్ చేయాలని సూచించారు. అలాగే ఫోన్ సెట్టింగ్స్‌లో 'ఇన్‌స్టాల్ ఫ్రమ్ అన్నోన్ సోర్సెస్' ఆప్షన్‌ను డిజేబుల్ చేసుకోవడం సురక్షితమని తెలిపారు. అదేవిధంగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో ఎవరైనా వీడియో కాల్ చేసి బెదిరిస్తే భయపడవద్దని, భారత చట్టాల్లో అలాంటి విధానం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లు అనిపిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. అప్రమత్తంగా ఉండటం ద్వారా ఇలాంటి మోసాలను నివారించ వచ్చని, ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

# బంగ్లాదేశ్‌లో ఘోర రైలు ప్రమాదండ 12 మంది మృతి

**-బస్సును ఢీకొన్న రైలు**
**-కుమిల్లా జిల్లాలో విషాదం**
**-పలువురికి తీవ్ర గాయాలు**





కుమిల్లా, మార్చి 22 (మనప్రజాప్రతినిధి): బంగ్లాదేశ్లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. కుమిల్లా జిల్లాలోని పదువా బజార్ క్రాసింగ్ వద్ద ఢాకాచట్టోగ్రామ్ ప్రధాన మార్గంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్‌లను దాటుతున్న బస్సును ఢాకా వైపు వెళ్తున్న రైలు ఢీకొట్టడంతో ఈ విషాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కనీసం 12 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఢీకొన్న ప్రభావం తీవ్రంగా ఉండటంతో బస్సు పూర్తిగా నుజ్జునుజ్జై పోయింది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర గాయాలకు గురయ్యారు. పోలీసుల ప్రకారం, రైలు ఢీకొన్న తర్వాత కూడా వెంటనే ఆగకపోవడంతో బస్సును దాదాపు అర కిలోమీటరు దూరం ఈడ్చుకెళ్లింది. దీంతో ప్రాణనష్టం మరింత పెరిగినట్లు అధికారులు తెలిపారు. ఘటన స్థలంలో హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించాయి. మృతదేహాలను బయటకు తీసి గుర్తింపు ప్రక్రియ ప్రారంభించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ట్రాక్ దాటే సమయంలో నిర్లక్ష్యం లేదా సిగ్నల్ వ్యవస్థలో లోపం కారణమై ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

సోమవారం మార్చి 23 2026



# మోదీ సరికొత్త రికార్డు...

**-అత్యధిక రోజులు ప్రభుత్వాధినేతగా కొనసాగిన నాయకుడు!**

**-8,391 రోజుల మైలురాయి సాధన**

**-సీఎంగా, ప్రధానిగా నిరవధిక సేవ**

**-చరిత్రలో నిలిచిన రాజకీయ ప్రయాణం**



మార్చి 22 (మనప్రజాప్రతినిధి): దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. ప్రభుత్వాధినేతగా మొత్తం 8,391 రోజులు పూర్తి చేసి దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించారు. సీఎంగా, ప్రధానిగా కలిపి 24 ఏళ్లకు పైగా ఎలాంటి విరామం లేకుండా పదవిలో కొనసాగడం ద్వారా ఈ ఘనత సాధించారు. ఈ క్రమంలో ఇప్పటివరకు 8,390 రోజులు పదవిలో కొనసాగిన పవన్ కుమార్ ఛామ్లింగ్ రికార్డును మోదీ అధిగమించారు. మోదీ 2001లో గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 2014 వరకు సీఎంగా కొనసాగి, అనంతరం దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కూడా ప్రధానిగా కొనసాగుతున్న ఆయన, గుజరాత్‌కు అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన నేతగా నిలిచారు. ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రయాణం, ప్రధానిగా మూడు సార్లు విజయంతో మరింత బలపడింది. 2014, 2019, 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా విజయాలు సాధించి మోదీ హ్యాట్రిక్ సాధించారు. ఈ క్రమంలో మూడు సార్లు ఎన్నికల్లో విజయం సాధించిన జవహర్ లాల్ నెహ్రూ రికార్డును సమం చేశారు. అలాగే వరుసగా అత్యధిక రోజులు ప్రధానిగా కొనసాగిన రెండో నాయకుడిగా నిలిచి, ఇందిరా గాంధీ రికార్డును దాటారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా కొనసాగిన నాయకుడిగా మోదీ చరిత్రలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మధిర విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు, మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.

# ఇల్లు కూలిపోయి దిక్కు తోచని స్థితిలో వృద్ధురాలు

**-ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి ఆదుకోవాలని వేడుకోలు**



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం ఆకునూరు గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన తుంగ పోషవ్వ ఇల్లు శిథిలావస్థకు చేరి ఆదివారం తెల్లవారుజామున కూలిపోయింది.రాత్రి నిద్రిస్తున్న సమయంలో పెంకుటిల్లు కూలిపోవడంతో అప్రమత్తమై ప్రమాదం నుంచి తప్పించుకుంది. గత కొన్ని సంవత్సరాల క్రితమే భర్త బాలయ్య తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందాడు.నాటినుండి వృద్ధాప్యంతో ఉన్న పోషవ్వ ఏ పని చేయలేక పింఛన్ పైనే ఆధారపడి జీవనం సాగిస్తుంది.తన ఇల్లు సైతం కూలిపోవడంతో కన్నీరుమున్నీరయ్యింది. ప్రభుత్వం,అధికారులు స్పందించి ఇల్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు.

# కొమురవెల్లి ఆలయంలో కాంట్రాక్టు ఉద్యోగాలను... అమ్ముకుంటున్న ఆలయ అధికారులు


**-దేవస్థానంలో అవుట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగాలను లక్షల రూపాయలకు అమ్ముకున్న ఆలయ ఈవో మరియు ఆలయ పాలకమండలి సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

**-ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ అందే బీరన్న**



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:జనగామనియోజకవర్గం,తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం అక్రమార్కులకు అడ్డాగా మారిందని ఇటీవల ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగులను నియమించుకోవాల్సిన అవసరాన్ని వదిలేసి డబ్బులకు ఆ ఉద్యోగాలను అమ్ముకున్న పరిస్థితికి దేవాలయాన్ని దిగజార్చారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ అందే బీరన్న అన్నారు.ఇటీవల కొమురవెల్లి దేవస్థానంలో అవుట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులను నియమించుకోవాలని అదేవిధంగా స్థానిక నిరుద్యోగ యువకులకు అవకాశాన్ని కల్పించాల్సిన పాలకవర్గం వారికి నచ్చిన వ్యక్తులకు లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగాలలో చేర్చుకోవడం సిగ్గుచేటని దీనికి వత్తాసు పలుకుతూ ఆలయ ఈవో వ్యవహరించడం సిగ్గుమాలిన చర్య అని. ప్రతి సంవత్సరం ఆలయంలో నిర్వహిస్తున్న వివిధ రకాల టెండర్లలో టెండర్లు దక్కించుకున్న వ్యక్తులు సంవత్సరాల తరబడి నుండి ఆలయానికి టెండర్ కి సంబంధించిన డబ్బులు పూర్తిస్థాయిలో చెల్లించకుంన్న ఆలయ అధికారులు పాలకవర్గం మరియు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మల్లన్న ఆలయ ఆదాయానికి గండి పడుతుంది ఇలా దేవాలయంలో అనేక రకాల అక్రమాలకు దారులు వేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఆలయ ఈవో అధికారులపై మరియు పాలకవర్గంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల స్థానిక నిరుద్యోగులను ఏకం చేసి దేవాదాయ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు ఆంజనే యులు, మైసయ్య,రాజు,కుమార్,కనకయ్య,తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో... నూతన కౌన్సిలర్ కు సన్మాన కార్యక్రమం



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఈ రోజు నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు దొండపాటి అప్పి రెడ్డి కి వారి స్వగృహంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ, దొండపాటి అప్పి రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నిక కావడం ఎంతో సంతోషకరమని తెలిపారు.వారు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.సన్మాన గ్రహీత దొండపాటి అప్పి రెడ్డి మాట్లాడుతూ, నేరేడుచర్ల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని, సమాజ సేవ చేయడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన వారందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తూ లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ములగుండ్ల వెంకట్ రెడ్డి, బసవకోటేశ్వరరావు, గంధం.శావయ్య, కొనతం.ఆదిరెడ్డి, , చిత్తలూరి సైదులు, రూపవత్ బాలు, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రసూలాబాద్ గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమం

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,కొమరవెల్లి మండలం,రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనుష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో జల మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్సీ పుట్ట వెంకటరెడ్డి,మరియు డిఈ.కే.నర్సింలు,డి ఈ. వి.యాదగిరి,ఏ ఈ. దివ్య,ఎంపీవో.శ్రీనివాస్ వర్మ,రావడం జరిగింది మిషన్ భగీరథ వాటర్ త్రాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది.ఆరో వాటర్ మరియు మిషన్ భగీరథ వాటర్ మరియు మన గ్రామాలలో ఉన్న బోర్ వాటర్ నిటిపై టెస్టులు చేసి ఏ వాటర్ మంచివి అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.మిషన్ భగీరథ వాటర్ లో మిల్లర్స్ మంచిగా ఉంటావని ఆర్ ఓ వాటర్ లో కెమికల్స్ ఉంటాయని తెలియజేసారు ఆర్వో వాటర్ తాగితే అనారోగ్య సమస్యలు వస్తాయని తెలియజేశారు.అలాగే గ్రామంలోని ప్రజలందరూ మిషన్ భగీరథ వాటర్ తాగాలని వాటర్ ను వేస్ట్ చేయవద్దని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అనూష స్వామి గౌడ్ మాట్లాడుతూ మిషన్ భగీర వాటర్ వాడుకునే విధంగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది అలాగే గ్రామ ప్రజలందరూ వాటర్ ను వేస్ట్ చేయవద్దని చెప్పడం జరిగింది. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలో

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశంవిద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలను నిర్మించడం కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ ఆయన పరిశీలన చేశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్, అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విక్రమార్క అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాలను పరిశీలన చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు. ఇవి కేవలం భవనాలు కాదు రేపటి తరాలను ఉజ్వలంగా నిర్మించే దార్శనిక దేవాలయాలుగా ఆయన అభివర్ణించారు.

# మహమ్మదాపూర్ శివాజీ యూత్ ఆధ్వర్యంలోని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు

హుస్నాబాద్ మార్చి//మన ప్రజాప్రతినిధి.. :హుస్నాబాద్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఆర్గనైజర్లు మార్కు శ్రీకాంత్ బొల్లి శ్రీనివాస్ ఈరోజు ఫైనల్ మ్యాచ్లో శివరాంపల్లి ఫస్ట్ ప్రైజ్ సెకండ్ ప్రైజ్ గాంధీ నగర్ టీములకు ఫస్ట్ ప్రైస్ 10,000 సెకండ్ ప్రైజ్ 5000 ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రత్నాకర్ రెడ్డి పిట్టల సాయిరాజ్ కాసాని రామ్ పిట్టల మోహన్ ఐలేని ప్రవీణ్ పొన్నం రాజేష్ పిట్టల రాజు మహమ్మదాపూర్ యూత్ మరియు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ టోర్నమెంట్కు అన్ని విధాల సహకరించడం జరిగింది



# కాంగ్రెస్ బడ్జెట్ డొల్ల..అభివృద్ధి నిధులు ఎక్కడ?

**-ఆరు గ్యారంటీలు మాటల్లోనేడకాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు సున్నా**

**-బిఆర్ఎస్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేశాం**

**-ప్రస్తుతం కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు**

**-కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం తగ్గింది..**

**-జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**




మనప్రజాప్రతినిధి// చేర్యాల:జనగామ నియోజకవర్గం, జనగామ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఫైర్ అయ్యారు.ఆరు గ్యారంటీలు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుంది కానీ ఆరు పైసలు కూడా ఖర్చు చేయలేదు.ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా డొల్లగా ఉంది. అందులో పెద్ద మోసం ఉంది.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.3.85 లక్షల కోట్లు ఖర్చు చేసి పెద్ద ప్రాజెక్టులు పూర్తి చేశాం.కాళేశ్వరం ప్రాజెక్టు,పాలేరు వద్ద పంచరామదాసు ప్రాజెక్టు,పాలమూరు ఎత్తిపోతల పథకం, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజల తాగునీటి సమస్యలు పరిష్కరించాం.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులను చూపాలి.బిఆర్ ఎస్ హయాంలో వరంగల్ హెల్త్ సిటీ కోసం రూ.1500 కోట్లతో ఇరవై నాలుగు అంతస్తుల భవనం నిర్మించాం.దేవాదుల ప్రాజెక్టుకుపదిహేను వేల కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశామని చెప్పారు.రైతుబంధు కింద పదకొండు దఫాల్లో డేబై రెండు వెల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.రైతు బీమా కింద లక్ష ముప్పై ఐదు వేల మందికి ఒక్కొక్కరికి ఐదు లక్షలు చెల్లించామని చెప్పారు.అసెంబ్లీలో ప్రాంత సమస్యలు చెప్పేందుకు అవకాశం లేక,మంత్రుల ను అడగాల్సిన పరిస్థితి వచ్చింది.బిఆర్ఎస్ పోరాటంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తోంది.జనగామ జిల్లా ప్రధాన సమస్య అయిన గానుగుపాడు బ్రిడ్జి కోసం మంత్రిని నాలుగు సార్లు అడగాల్సి వచ్చింది.గతంలో మంజూరు చేసిన రోడ్లకు నిధులు కేటాయించడం లేదు.బ్రిడ్జిల నిర్మాణంపై అడిగితే ప్రభుత్వం స్పందన లేకుండా ఉంది.గతంలో అసెంబ్లీలో సమస్యలు లేవనెత్తితే సమాధానాలు వచ్చేవి. ఇప్పుడు అలాంటిది లేదు.ప్రస్తుతం కాంట్రాక్టర్లు బిల్లులు రాకపోవడంతో పనులు చేయడానికి ముందుకు రావడం లేదు.గతంలో ఒక కాంట్రాక్టర్ పిలిస్తే పదిమంది వచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది.రైతుబంధు ఇవ్వకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం తగ్గింది.మళ్లీ అసెంబ్లీలో అవకాశం వస్తే బడ్జెట్పై చర్చిస్తాను.ప్రాంత సమస్యలు, సాగునీటి అంశాలపై మంత్రులను మరియు ముఖ్యమంత్రిని కలిసి ప్రస్తావిస్తాను.చెరువులు నింపే అంశాన్ని కూడా అసెంబ్లీలో తీసుకెళ్తాను.ప్రస్తుత ప్రభుత్వంలో ఓ దళిత మహిళకు లోన్లు ఇచ్చి గత కలెక్టర్ ఆధ్వర్యంలో వనిత టీ స్టాల్ ను ప్రారంభించారు. దళిత మహిళకు ఇచ్చిన లోన్లతో ప్రారంభించిన వనిత టీ స్టాల్ను తొలగించకూడదు.టీ స్టాల్ తొలగిస్తే మహిళలు తీసుకున్న లోన్లు ఎలా చెల్లిస్తారో అధి కారులు ఆలోచించాలి.

# ఆయిల్ ఫ్యాన్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వెళ్లిన చేర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నర్మెట్టలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ సభకు తరలి వెళ్లిన చేర్యాల పట్టణ రైతులు మరియు నాయకులు.ఈ కార్యక్రమానికి చేర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, కౌన్సిలర్లు వెలగల దుర్గయ్య,ఎండి కాజా, పోతుగంటి ప్రసాద్,మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి,గుస్క వాసంతి,మాజీ కౌన్సిలర్లు ముస్త్యాల యాదగిరి,నీలం సన్నీ, అంబాల రాములు గౌడ్,అంబాల శ్రీనివాస్, పచ్చిమడ్ల వెంకటయ్య,శని గారి బిక్షపతి,తుమ్మలపల్లి సంతోష్,అంబటి అంజయ్య,తదితరులు తరలి వెళ్లారు.



# మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు

మనప్రజాప్రతినిధి// హైదరాబాద్:దరఖాస్తుకు చివరి తేదీ 05, ఏప్రిల్ 2026వివరాలు వెల్లడించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అమరావతి హైదరాబాద్:ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ.. అక్షరాయుధాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “కేవలం నిరసనలు, పోరాటాలకే పరిమితం కాకుండా, వృత్తిపరంగా జర్నలిస్టులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2023లో ఈ పురస్కారాల ప్రక్రియను ప్రారంభించామన్నారు. గత మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు, విజయవాడ నగరాల్లో అత్యద్భుతంగా కార్యక్రమాలను నిర్వహించామని, ఈ ఏడాది (2026) కూడా ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నామని వివరించారు. గతంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ గారు, సుప్రీంకోర్టు పూర్వపు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ గారు వంటి మహనీయుల చేతుల మీదుగా ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేశామని, ఈ ఏడాది కూడా అంతే స్థాయిలో గొప్పగా నిర్వహించేందుకు ప్రయతిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 40 విభాగాలకు గాను 50 మంది జర్నలిస్టులకు ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. అందులో మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రాజకీయంగా, పాలనాపరంగా విడిపోయినా జర్నలిస్టులు మాత్రం విడిపోలేదు అని, అందుకే మేమంతా తెలుగు జర్నలిస్టులం అని గర్వంగా చెబుతున్నామన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల ఐక్యతకు సంక్షేమానికి కృషి చేస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతియేటా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిభ కలిగిన జర్నలిస్టులను గుర్తించి, సమాజానికి మెరుగైన జర్నలిజాన్ని అందించడమే తమ సంఘం లక్ష్యమన్నారు.వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన జర్నలిస్టులకు ఈ పురస్కారాలు మరింత ఉత్తేజాన్నిస్తాయని రంగనాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాస్, బోడపాటి సుబ్బారావు, హనుమంతాచారి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్జల శ్రీనివాస్, మేనం శ్యామ్, గడ్డం సత్యనారాయణ తదితరులు ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి కన్వీనర్ లుగా వ్యవహరిస్తున్నారు.ఇట్లుమీడియా కోఆర్డినేటర్,తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం.7036602022, 9866001612

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో డయాబెటిస్ శిబిరం

నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )లయన్స్ క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యం లో ఉచిత డయాబెటిస్ మరియు రక్తపోటు పరీక్షా శిబిరం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రాజీవనగర్ లో ఈరోజు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలందరూ ఉచిత పరీక్షలు చేయించుకొని మీరు ఆరోగ్యంగా ఉండాలని, లైన్స్ క్లబ్ ద్వారా ఇలాంటి సేవలను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిస్టబ్ చైర్ పర్సన్ చల్ల ప్రభాకరరెడ్డి ,వై.సత్యనారాయణరెడ్డి,లయన్ బసవ కోటెశ్వరరావు,కొణతం ఆదిరెడ్డి,కందిబండ శ్రీనివాస్,బాల వెంకటేశ్వర్లు ,గంధం షావయ్య తదితరులు పాల్గొన్నారు



# రసూలాబాద్ గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమం

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,కొమరవెల్లి మండలం,రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనుష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో జల మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్సీ పుట్ట వెంకటరెడ్డి,మరియు డిఈ.కే.నర్సింలు,డి ఈ. వి.యాదగిరి,ఏ ఈ. దివ్య,ఎంపీవో.శ్రీనివాస్ వర్మ,రావడం జరిగింది మిషన్ భగీరథ వాటర్ త్రాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది.ఆరో వాటర్ మరియు మిషన్ భగీరథ వాటర్ మరియు మన గ్రామాలలో ఉన్న బోర్ వాటర్ నిటిపై టెస్టులు చేసి ఏ వాటర్ మంచివి అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.మిషన్ భగీరథ వాటర్ లో మిల్లర్స్ మంచిగా ఉంటావని ఆర్ ఓ వాటర్ లో కెమికల్స్ ఉంటాయని తెలియజేసారు ఆర్వో వాటర్ తాగితే అనారోగ్య సమస్యలు వస్తాయని తెలియజేశారు.అలాగే గ్రామంలోని ప్రజలందరూ మిషన్ భగీరథ వాటర్ తాగాలని వాటర్ ను వేస్ట్ చేయవద్దని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అనూష స్వామి గౌడ్ మాట్లాడుతూ మిషన్ భగీర వాటర్ వాడుకునే విధంగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది అలాగే గ్రామ ప్రజలందరూ వాటర్ ను వేస్ట్ చేయవద్దని చెప్పడం జరిగింది. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలో మా గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమం చేసినందుకు మా గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ వాటర్ మీద అవగాహన కల్పించినందుకు జిల్లా అధికారులందరికీ గ్రామ ప్రజల తరపున పాలకవర్గం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్,మాజీ సర్పంచ్ స్వామి గౌడ్,వార్డు సభ్యులు మల్లేశం,బౌద్ధార్,మంజుల, లక్ష్మి,పరశురాములు,శ్రీకాంత్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలనర్స్,వివిధ శాఖల అధికారులు,గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు,గ్రామపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.



# హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో కేసిఆర్ హరీష్ రావు కి పాలాభిషేకం

హుస్నాబాద్ మార్చి// మన ప్రజాప్రతినిధి.22:సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మేట గ్రామం లో దేశం లోని ఒక పేద్ద అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ తీసుకొచ్చిన ఘనత బిఆర్ ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి హరీష్ అన్న గారికి మాజీ శాసన సభ్యులు సతీష్ కుమార్ గారికి బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అయిల్ ఫామ్ ఫ్యాక్టరీని తీసుకొచ్చిన ఘనత గత బిఆర్ యస్ ప్రభుత్వదే హరీష్ అన్న కృషి వలన అయిల్ ఫామ్ ఫ్యాక్టరీసిద్దిపేట జిల్లా నల్గొండ మండలం నార పేట గ్రామంలో దేశంలోనే అతిపెద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని తీసుకొచ్చిన ఘనత గత బిఆర్ఎఫ్ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని పేర్కొన్నారు 300 కోట్ల రూపాయలతో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని తీసుక వచ్చి రైతులను ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేశారు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పట్టుదలతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని తీసుకురావడం కోసం ప్రముఖ పాత్ర పోషించినారు జిల్లా లో దాదాపు 12వేల ఎకరాల సాగు అయిల్ ఫామ్ పంట ను వేసేశీదుకు గ్రామ గ్రామాన అయిల్ ఫామ్ పంట పై అవగాహన చేసి రైతులను ఒప్పించి అయిల్ ఫామ్ పంటను వేయిశీచినారు హరీష్ అన్న కష్ట ఫలితమే ఈ రోజున అతిపెద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీగా పేరు తీసుకొచ్చినాది కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పలేక పోతున్నారు కాంగ్రెస్ నాయకులు బి ఆర్ యస్ పార్టీ నాయకుల పై ఎన్ని కుట్రలు చేసి ప్రజలు దూరం చేయలేరు కే సి ఆర్ హరీష్ రైతుల కోసం చేసిన మేలును ప్రజలు ఎప్పుడు మరిచి పోలేరు అని చెప్పుతున్నాం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చలేదు కనీసం రైతులకు ఇచ్చిన హామీలు కుడా నెరవేర్చలేని పరిస్థితి లో ఉంది రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తాది అని తెలుపుతున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి పట్టణ అధ్యక్షులు ఎమ్ ఎ అన్వర్ పాషా మున్సిపల్ కౌన్సిలర్స్ గాదపాక రవీందర్ గడిపే సంపత్ పార్టీ సీనియర్ నాయకులు బీలు నాయక్ సూరంపల్లి పరశురాములు కన్నోజు రామకృష్ణ కొశీకట రవీందర్ ఇంద్రాల సారయ్య యాస శ్రీనివాస్ కాశపోబోయిన శీను మేకల వికాస్ యాదవ్ సిదిరాల శ్రీనివాస్ జీవన్ నర్సింహా రెడ్డి గోపాగోని అరవింద్ గౌడ్ బూర వెంకన్న గౌడ్ కనుకయ్య

